ఆదిలాబాద్-మంచిర్యాల
తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్
శనివారం 07 డిసెంబర్ 2024 , పేజీలు 05



## అటవీ జంతువులను
# వేటాడితే కఠిన చర్యలు
### - నిషానిలో అవగాహన సదస్సు
### - ఎఫ్ఆర్ఓ మజారోద్దీన్



కెరమెరి ,సూర్య మేజర్ న్యూస్

అటవీ జంతువులను వేటాడితే కేసులు నమోదు చేసికఠిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ అన్నారు.శుక్రవారం మండలంలోని నిషాని గ్రామంలో అటవీ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ అటవి జంతువుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామస్తులకు అటవీ జంతువుల పరిరక్షణ పై అవగాహన కల్పించారు. అడవుల సంరక్షణకు ఎప్పటికప్పుడు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎవరైనా అక్రమంగా కలప తరలిస్తే అటవి అధికారులకు తెలియజేయాలన్నారు.అటవీ ప్రాంతంలో నిప్పు పెట్టకూడదని అది పర్యావరణానికి ముప్పు కలిగిస్తుందని అన్నారు. అటవీ జంతువుల సంరక్షణ వల్ల పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు విజయ్ ప్రకాష్ వెంకట్ ఎఫ్ బి ఓ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు
# ఏదీ
# జీవన భృతి?



వివరాలు 2లో

- ◈ శిథిలమవుతున్న ఆటో డ్రైవర్ల జీవితాలు
- ◈ సంవత్సర కాలం గడుస్తున్న అందని సాయం
- ◈ పథకం ఊసే ఎత్తని రాష్ట్ర ప్రభుత్వం
- ◈ ఫ్రీ బస్సులతో ఆటోలకు తగ్గిన గిరాకీ
- ◈ ఈఎంఐలు కట్టలేక.. కుటుంబాలు గడువక అవస్థలు
- ◈ జీవన భృతి ఇవ్వాలని డ్రైవర్ల డిమాండ్

## విద్యార్థులకు
# మెనూ ప్రకారం
### పౌష్టిక ఆహారం అందించాలి

- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

2లో




## మండలంలో ఐటీడీఏ పివో పర్యటన
### ఉపాధ్యాయుడు సస్పెండ్

నార్నూర్ డిసెంబర్ 6 మేజర్ సూర్య న్యూస్



నార్నూర్ మండలంలో ఐటీడీఏ పివో ఖుష్బు గుప్తా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. మండలంలోని దేవారిగూడ, నాగల్ కొండ, జామడ స్పోర్ట్స్ స్కూల్‌లను సందర్శించారు. అనంతరం గంగాపూర్ ప్రాథమిక పాఠశాలలో నాసిరకం భోజనం ఉండటంతో ఏజెన్సీని రద్దు చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయుడు యశ్వంత్ ను సస్పెండ్ చేశారు.విద్యార్థులకి నాణ్యమైన విద్య,భోజనం అందించాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని అన్నారు.

## పలు విద్యా సంస్థలను
# ఆకస్మిక తనిఖీ



- ▶ విద్యార్థులతో కలిసి భోజనం
- ▶ పాఠశాలలో పూర్వ ప్రాథమిక విద్యను విలీనం చేయాలి
- ▶ బహు విషయ బహుళ బోధన ఉండకుండా తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలి
- ▶ విద్యా కమీషన్ చైర్మెన్ ఆకునూరి మురళీ

ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్

తెలంగాణా రాష్ట్ర విద్యా కమీషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళీ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తాలతో కలసి శుక్రవారం ఉట్నూర్‌లో విద్యాసంస్థలను తనిఖీ చేసిన విద్యా కమీషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళీ.యాపల్ గూడ జిల్లా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బెస్ట్ స్కూల్ అని ప్రశంసించిన విద్యా కమీషన్ ఛైర్మెన్ ఆకునూరి మురళీ. ( మిగితా...2లో )



## వీధి వ్యాపారులు
# తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే
### తమ వ్యాపారాన్ని నిర్వహించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

3లో

## బెల్లంపల్లిలో మామిడి
# కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు సన్నాహాలు
### - మార్కెట్ యార్డ్‌లో షెడ్లను పరిశీలించిన జిల్లా మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్

బెల్లంపల్లి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:

బెల్లంపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈ సీజన్ లోనే మామిడి పండ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ షాబుద్దీన్ తెలిపారు. ( మిగితా...2లో )



## పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో వీధి వ్యాపారులు తమకు కేటాయించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని నిర్వహించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కూరగాయలు పండ్లు, పూలు ఇతర వీధి వ్యాపారస్తులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాన్ని చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా రోడ్లపై వ్యాపారాన్ని నిర్వహించరాదన్నారు. పట్టణంలో పార్కింగ్ సమస్య అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించాలని, పార్కింగ్ నియంత్రణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. షాపింగ్ మాల్, ఇతర వ్యాపార సముదాయాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ ను నియంత్రించాలన్నారు. వెజ్, నాన్ వెజ్ వ్యాపారులు నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే తమ వ్యాపారాలు చేసుకోవాలని తెలిపారు. చేపల మార్కెట్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, మెప్మా పిడి సుభాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**మందమర్రి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**

గత కొన్ని సంవత్సరాలుగా తమ పిల్లలకు ఉత్తమ విద్యను అందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు తమ వంతు బాధ్యతగా వారిని ఘనంగా సన్మానించారు. పట్టణంలోని ఫిల్టర్ బెడ్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యమై, పిల్లల విద్య అభివృద్ధికై నిస్వార్ధంగా సేవలు అందించి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు జగదీశ్వర్ గౌడ్, ఎ సోము, సుగుణ లను పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలుకుతూ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎస్ శ్రీనివాస్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మజ లు హాజరై మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు



బదిలీలు సహజమని అన్నారు. వారు పాఠశాలకు ఎనలేని సేవలు చేశారని, మంచి ఫలితాలు తీసుకువచ్చారని, వారిని అభినందిస్తూ వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, ఉమాదేవి, బీమ్ పుత్ర శ్రీనివాస్, రవి, పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**రామకృష్ణాపూర్,డిసెంబర్06,సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది,బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంభగోని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థికవేత్త, న్యాయకోవిదుడు, రాజ నీతిజ్ఞుడు,భారత రాజ్యాంగంలో కీలక పాత్రధారి,



అంటరానితనం, వివక్షలపై పోరు చేసిన భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ అని అన్నారు.భారతదేశ ఔన్నత్యాన్ని,ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత కీర్తి శిఖరం, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఉద్య మించి. అణగారిన వర్గాల ఆర్థిక సామాజిక సాధికరిత కోసం తన జీవితం చివరి వరకు పోరాటం చేసిన యోధుడు భారత రత్న "డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళు లు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ రేవల్లి ఓదేలు. జిలకర మహేష్. బోయినపల్లి అనిల్ రావు. నాయకులు అలుగుల సత్తయ్య. జక్కన్న బోయిన కుమార్.యూత్ విద్యార్థి నాయకులు చంద్ర కిరణ్. లక్ష్మీకాంత్.సాయి కృష్ణ. శివ. మనీ. వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

### డా.బిఆర్ అంబేద్కర్‌కి

## ఘన నివాళులు

**పెంబి, డిసెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్:**

రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెంబి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దకొవ్వొత్తులతో,ఇటిక్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి,నాయకులు, మల్లెపెల్లి స్వామి,బోరె రమేష్,మాజీ ఎంపీటీసీ ఆరె రాజేందర్, బిఆర్ఎస్ నాయకులురాలు గోదూరి సరోజ,తోకల మహేందర్,అశోక్, ధర్మరాజు, రమేష్, రాజ్ కుమార్, శశి, శైలెందర్,మల్లేష్, యోగి, ఇటిక్యాల మాజీ సర్పంచ్ మహేందర్, పటేల్ గణేష్, వినాయక్, యువత పాల్గొన్నారు.



## పత్తి రైతులను దోచుకుంటున్న దళారులు

### - అనుమతులు లేకున్నా అక్రమ కొనుగోలు
### - పత్తి రైతులని దగా చేస్తున్న దళారులు
### -తూకాలలో మోసాలు తెల్ల బోతున్న తెల్ల బంగారం రైతులు
### -ప్రభుత్వ ఆదాయానికి గండి,పట్టించుకోని సంబంధిత అధికారులు



**ఇచ్చోడ, డిసెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్ :**

పత్తి పంట వేసినప్పటినుంచి ఆరుకాలం కష్టం చేసి పొట్ట చేత పట్టుకొని పండించిన పత్తి పంట



చేతికి వచ్చిన సమయంలో మండలంలోని రైతుల అమాయకత్వాన్ని వీళ్ళ పెట్టుబడిగా మలుచుకుని సి సిఐ ప్రకటించిన ధర కాకుండా భిన్నంగా వీళ్ళ ఇష్టానుసారంగా రేటును నిర్ణయించి దళారులు పత్తి పంటను తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ, పత్తి రైతులను దోచుకుంటున్నారని పత్తి రైతులు వాపోతున్నారు.రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఒక బస్తాకు కేజీ కట్ అలాగే ఆర్తి హమాలీ ,వీళ్ళ కమిషన్ అంటూ మండలంలో ఎలాంటి అనుమతులు పొందనప్పటికి తమ ఇష్టాను సారం మండల కేంద్రంలో కాంటలు ఏర్పాటు చేసి దాదాపుగా క్వింటాలుకు రూ.500 నుండి 700 రూ.కు కొనుగోలు చేస్తూ రైతుల వద్దనుంచి విచ్చలవిడిగా సొమ్ము చేసుకుంటు ప్రభుత్వ ఆధాయానికి గండికొడుతున్నారు.దీనిపై ఎలాంటి చర్యలు లేకుండా చూసి చూడనట్టు తూ తూ మంత్రంగా పని చేస్తున్న మార్కెటింగ్,తుని కొలతల అధికారులు.


### కొనుగోలుకు అనుమతులు ఉన్నాయి.. ...కార్యదర్శి

ఇచ్చోడ మండలంలో పత్తి రైతుల నుండి పత్తిని కొనుగోలు చేయడానికి అనుమతులు ఉన్నాయా అని చరవాణిలో సంప్రదించగా కొనుగోలు చేయడానికి అనుమతులు ఉన్నాయంటు సమాధానం ఇచ్చారు.వీరిలో ఎంత మందికి ఉన్నాయంటే సమాధానం రాలేదు.

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**ముధోల్,06డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**

గ్రామాల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని హనుమాన్ ఆలయం నుండి గాంధీ చౌక్ వరకు సీసీ రోడ్డు,సాయి మాధవ్ నగర్ కాలనీల్లో సీసీ రోడ్డు, డైనేజిల నిర్మాణానికి ఎన్ఆర్ఈజీఎస్ మంజూరైన 80 లక్షల నిధులతో భూమి పూజను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తానని అన్నారు. గ్రా మాల్లో సిసి రోడ్డు, తాగునీటి, సాగునీరు, రహదారుల నిర్మా ణం,తదితర మౌలికల వసతుల కల్పనకు కృషి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ



మండల అధ్యక్షులు కోరిపోతన్న,పిఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ జె డ్పిటిసి లక్ష్మీ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజి భూమేష్, నాయకులు తాటివార్ రమేష్,ధర్మపురి శ్రీనివాస్,సప్పటోళ్ల పోత న్న,బతినొల్ల సాయి,మోహన్ యాద వ్,గడ్డం అనిల్‌తో పాటు తదితరులున్నారు.

### గైర్హాజరు ఉద్యోగులకు

## కౌన్సిలింగ్

**మందమర్రి, డిసెంబర్ 06, సూర్య మేజర్ న్యూస్.**

సింగరేణి సంస్థలో దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు సింగరేణి అధికారులు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి ఏరియా స్థానిక సి ఇ ఆర్ క్లబ్ లో ఏరియాలో ని కాసిపేట 1, 2 గనులలో కనీసం 100 మస్టర్లు చేయని, గైర్హాజరు ఉద్యోగులకు ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్యామిలి కౌన్సిలింగ్ నిర్వహించగా 250 మందికి గాను 100 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జిఎం ప్రసాద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, సింగరేణి సంస్థలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇక నుండి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్లు చేయాలని సూచించారు. భూగర్భ గనులలో హాజరు శాతాన్ని పెంచి సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంఓఏఐ ప్రెసిడెంట్ రమేష్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా హాస్పిటల్ డాక్టర్ జయవాని, డివై పిఎం విశ్రాంత్, ఏఐటీయూసీ నాయకులు బానయ్య, సింగరేణి సేవాసమితి సభ్యులు, గైర్హాజరు ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం 07 డిసెంబర్ 2024

# స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి

## - ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

**మంచిర్యాలప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**



ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2026లో భాగంగా పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా సూపొందించాలని ఓర్ల జాబితా వరిశీలకులు సురేంద్రమోహన్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సదావత్ మోతిబాల్, ఉట్నూర్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, శ్రద్ధా శుక్లా, మంచిర్యాల, బెల్లంపల్లి, ఆసిఫాబాద్ ఆర్.డి.ఓ.లు శ్రీనివాస్ రావు, హరికృష్ణ, లోకేశ్వర్రావు, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ, లైంసా ఆర్.డి.ఓ లతో కలిసి ఈ.ఆర్.ఓ.లు, ఎ. ఈ అర్.ఓలు ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓలర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ 01-01-2025 నాటికి 18 సం.ర వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జాబితాలో రెండు/ మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుందానికి సంబందించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 11, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పాఠం 6, 7, 8 ద్వారా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితా నుండి తొలగింపులు, మరణించిన వారి వివరాలు తొలగించే సమయంలో నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, సంబందిత ధృవపత్రాలను పరిశీనించి దర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితాలో నూతన ఓటరు నమోదు, తొలగింపులకు సంబందించి టాప్-20 పోలింగ్ కేంద్రాల వివరాలను పునఃపరిశీలించాలని, ఎపిక్ కార్డుల ప్రింట్ సంబంధిత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.



జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పారణ 6,7 కి ద్వారా అందిన దరఖాస్తులు, అధ్యంతరాలను ఈ నెల 240. తేదీ లోపు పరిష్కరించడం అరుగుతుందని, జనవరి 1, 2005న తుది బార్జితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు జిల్లాలో ముసాయిదా జాబితా ప్రకారం 3 లక్షల 23 వేల 278 మంది పురుషులు, 3 లక్షల 20 వేల 924 మంది మహిళలు, 45 మంది ఇతరులు, 32 మంది ఎన్.ఆర్.ఐ.ముంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, జిల్లాలో ఎన్నికల నిర్వహణ కొరకు 747 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. ఎస్.ఎస్.ఆర్ -2025 కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

**ముధోల్,06డిసెంబర్,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన ముధోల్ లోని నయాబాది చౌరస్తా వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ ఘనంగా జరుపుకున్నారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలు వురు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరి వాడని ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని అన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అందరికీ ఆదర్శనీయమన్నారు. సమాజంలో అణ గారిన పేద వెనుకబడిన వర్గాలకు సా మూహిక రక్షణ కల్పించిన మహౌన్న త వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహీల్దార్ శ్రీకాంత్ ,మాజీ ఉప సర్పంచ్‌లు గడ్డం సుభాష్, మోహన్ యాదవ్,నాయకులు తాటివార్ రమేష్,బత్తినొల్ల సాయి, సిద్ధార్థ యూత్ అధ్యక్షులు ధమ్మపాల్, దళితసంఘాలనాయకులుమహేందర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**నార్నూర్ లో**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని మండల కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్ నాయక్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. దేశ ప్రజలకు రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాల ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించారాని అన్నారు. అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోని ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి హేమలత బ్రిజు లాల్, సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవరావు లోకండే,మడవి మాన్కు కేశవ్ లోకండే,మాజీ ఎంపిటిసి రుక్మాబాయి,దుర్గే కాంతారావు,చాలూర్కర్ ప్రకాష్, మాజీ ఉప సర్పంచ్ మహేందర్, గంగాసింగ్, బిక్షపతి రాథోడ్, చంద్రశేఖర్, అర్క గోవింద్, సుల్తాన్ ఖాన్, విట్టల్ కర్మాన్కార్,శాంతారావు, అన్నా భావు సాటే అసోసియేషన్ అధ్యక్షులు కోర్రల మహేందర్, జాకీరల్లా ఖాన్, షేక్ హుస్సేన్,దుర్గే కేశవ్, విజయ్, బర్కుంబే రాజు, అనిల్ దుర్గే,వికాస్ టైలర్, భీమ్రావు సునీల్ నిర్మల బాయి,మీనా, చంద్రకళ, శాంతాబాయి మరియు అంబేద్కర్ అసోసియేషన్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. →



## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

**మంచిర్యాల టౌన్, డిసెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట పైన వాకర్స్ రీడింగ్ రూమ్ ఆవరణలో శుక్రవారం భారత స్వాతంత్ర్య సమరయోధుడు,భారత రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువురు వాకర్స్ పూలమాలలు వేసి వినమ్రంగ నివాళులు




అర్పించారు.ఈ సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే పార్లమెంట్ లో బిల్లు పాస్ అయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినదనే విషయాన్ని ఎవరు మర్చిపోకూడదు అని అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు అందరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,ఉపాధ్యక్షులు చింతకింది రమేష్,బూర్ల జ్ఞాని,కార్యదర్శి పుప్పిరెడ్డి రామిరెడ్డి కార్యవర్గ సభ్యులు సలహాదారులు డాక్టర్ త్రినాధరావు,ఓడ్డే రాజమౌళి,వేముల వీరస్వామి,కృష్ణారెడ్డి,కాటం లక్ష్మణ్,రాజిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,జి. సత్యనారాయణమూర్తి,జి రాజారాం,సింగరేణి మాజీ జనరల్ మేనేజర్ కె.గురువయ్య,దాసరి వెంకటేశ్వర్లు,దండే మధు,తిరుపతి రెడ్డి,మార్కండేయులు,పర్వతాలు యాదవ్,పాయల మల్లన్న,అంజన్న డిప్యూటీ తహసిల్దార్,మల్లేష్ తదితరులు,పాల్గొన్నారు.

## గొడవను అడ్డుకున్న పాపానికి గూన పెంకుతో మోది మహిళను హత్య చేసిన యువకుడు

**బెల్లంపల్లి, డిసెంబర్ 6, సూర్యా మేజర్ న్యూస్:**

పాత బెల్లంపల్లి గ్రామంలో జరుగుతున్న గొడవను అడ్డుకునేందుకు వెల్లిన ఓ మహిళ పై గ్రామానికి చెందిన ఓ యువకుడు గూన పెంకుతో మోది హత్య చేశాడు. ఈ సంఘటనలో మరో ఇద్దరు మహిళలు గాయపడ్డారు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పాత బెల్లంపల్లి గ్రామంలో గురువారం రాత్రి 9:40 గంటల ప్రాంతంలో చోటుచేసుకుంది. తాళ్ళగురిజాల ఎస్సై రమేష్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మన్నెగూడెం గ్రామానికి చెందిన కమ్మరి మహేష్ అనే యువకుడు పద్మ అనే మహిళతో గొడవ పడుతుండగా అక్కడికి ఎండల కమల (50) చింతపురి బుచ్చమ్మ లు వెల్లి పద్మతో గొడవ ఎందుకు పడుతున్నావని అడ్డుకోవడంతో వారిని మహేష్ తోసి వేయడంతో వారు ఇద్దరు కింద పడ్డారన్నారు. కింద పడ్డ ఎండల కమల తలపై గూన పెంకుతో మహేష్ మోదాడన్నారు. తీవ్రంగా గాయ పడ్డ కమల తో సహా గాయ పడ్డ మహిళలను వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. చికిత్స పొందుతూ ఎండల కమల గురువారం అర్ధరాత్రి మృతి చెందిందన్నారు. కమలకు ఇద్దరు పిల్లలు భర్త ఉన్నాడన్నారు. ఈసంఘటనలో గాయ పడ్డ పద్మ ,బుచ్చమ్మ లు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. మృతురాలి భర్త వెంకటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## భైంసాలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**భైంసా టౌన్,డిసెంబర్ 06,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో




భాగంగా భైంసా పట్టణంలోని బస్టాండ్ ముందర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆనందిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అపర మేధావి అంబేద్కర్ అని కొనియాడారు.అంతేకాకుండా దేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా తుది శ్వాస వరకు జీవించారని ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బహుజన సంఘ నాయకులు, తదితరులు ఉన్నారు.

## బెల్లంపల్లి కాంటా చౌరస్తాను అంబేద్కర్ చౌరస్తాగా నేమ్ బోర్డ్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులర్పించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత.బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాను అంబేద్కర్ చౌరస్తాగా నేమ్ బోర్డ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జక్కుల శ్వేత మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియాలో నడిబొడ్డున ఉన్నటువంటి కాంటా చౌరస్తా పేరు 60 సంవత్సరాల నుంచి ఉండేది గత కొద్దిరోజుల క్రితం కౌన్సిల్ సభ్యులు అంతా కలిసి కాంటా చౌరస్తాను అంబేద్కర్ చౌరస్తాగా మార్చాలని కౌన్సిల్ తీర్మానం చేసుకోవడం జరిగింది. శుక్రవారం రోజున అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా కాంటా చౌరస్తాను అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందని, నేమ్ బోర్డు ఇనాగరేషన్ చేసుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిలుముల శంకర్,మల్లారపు చినరాజం, తెలంగాణ దళిత సంఘాల అధ్యక్షులు కుంభాల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గం గోపాల్, ప్రధాన కార్యదర్శి రత్నం ఐలయ్య,ఉపాధ్యక్షులు సోత్కూ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి - ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2025లో భాగంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఓటర్ల జాబితా పరిశీలకులు సురేంద్రమోహన్




అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, కాగజ్‌నగర్, ఉట్నూర్, సబ్ కలెక్టర్లు శ్రద్ధా శుక్లా, యువరాజ్ మర్మాట్, ఆసిఫాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి ఆర్.డి.ఓ.లు లోకేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రావు, హరికృష్ణ, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.చంద్రకళ, భైంసా ఆర్.డి.ఓ. లతో కలిసి ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా పరిశీలకులు మాట్లాడుతూ 01-01-2025 నాటికి 18 సం?ల వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకోవాలని, ఓటర్ల జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, జాబితాలో రెండు / మూడు ఎపిక్ కార్డులు కలిగిన, చిరునామా మారిన, మరణించిన వారి వివరాలు మార్పులు, సవరణలు, తొలగింపులపై ప్రత్యేక దృష్టి సారించాలని, భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకే కుటుంబానికి సంబంధించి కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా జాబితా రూపొందించాలని, 18 సం?లు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఓటు నమోదు చేసుకునేందుకు జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 తేదీలను ప్రామాణికంగా తీసుకుంటుందని, ప్రజలందరికీ తెలిసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఫారం 6, 7, 8 ద్వారా నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితా నుండి తొలగింపులు, మరణించిన వారి వివరాలు తొలగించే సమయంలో నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేసి, సంబంధిత ధృవపత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జాబితాలో నూతన ఓటరు నమోదు, తొలగింపులకు సంబంధించి టాప్-20 పోలింగ్ కేంద్రాల వివరాలను పునబీపరిశీలించాలని, ఎపిక్ కార్డుల ప్రింట్ సంబంధిత అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

జిల్లా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6,7,8 ద్వారా అందిన దరఖాస్తులలో 2 వేల 120 పెండింగ్ ఉన్న దరఖాస్తులతో పాటు అభ్యంతరాలను ఈ నెల 24వ తేదీ లోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జనవరి 1, 2025న తుది జాబితా ప్రచురణ కొరకు ఎన్నికల సంఘం అనుమతి పొంది 6వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఓటరు నమోదు, సవరణల కొరకు ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరిగిందని, శిబిరంలో సేకరించిన దరఖాస్తుల సంబంధిత అంశాలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి గేదె మృతి

**కడెం,డిసెంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**


కడెం మండలం ఎలాగడప గ్రామానికి చెందిన పడగల రాజన్న కు చెందిన గేదే కరెంట్ షాక్ తగిలి గురువారం రోజున మృతి చెందింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన రాజన్న గేదె ఉదయం మేతకు వెళ్తున్న సమయంలో మార్గ మధ్యలో రోడ్డు కు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తీగలు గేదెకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన గేదె విలువ 50 వేల వరకు ఉంటుందని బాధిత రైతు రాజన్న పేర్కొన్నాడు. అధికారులు స్పందించి మృతి చెందిన గేదె కు నష్ట పరిహారం అందించి , ఆదుకోవాలని కోరుతున్నాడు.



## విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలి - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 డిసెంబర్ సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి




తరగతి గదులు, వంటశాల, పరిసరాలు, రిజిస్టర్లను పరిశీలించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు కార్యచరణ ప్రకారం నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు గణితమునకు సంబంధించిన ప్రశ్నలు వేసి స్వయంగా విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడం జరిగింది. ప్రతి రోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని, ఉదయము, సాయంత్రం వేళల్లో మరింతగా సాధన చేయాలని, ప్రత్యేక తరగతులలో విద్యార్థులకు కలిగిన సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని, అప్పుడే 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. అభ్యాస దీపికలలో ఇచ్చిన ప్రతి ప్రశ్నను సాధన చేయాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించే దిశగా ఏకాగ్రతతో కృషి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్

**చింతలమానేపల్లి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి రవీంద్ర నగర్ 1 లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా పాలనాధికారి వెంకటేష్ ధోత్రే, జిల్లా అడిషనల్ కలెక్టర్ శుక్ల శుద్ధ.ఎంపీడీవో కార్యాలయం లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఆన్లైన్ విధానాన్ని పరిశీలించి పలు సూచనలు చేసి త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో కోట ప్రసాద్ కు తెలిపారు. అలాగే తహసిల్దార్ కార్యాలయంలోని పలు రికార్డుల పత్రాలను పరిశీలించి ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సక్రమంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను దరఖాస్తుదారులకు పూర్తి చేయాలని ఎమ్మార్వో మునవర్ షరీఫ్ కు తెలిపారు. ఎంపీడీవో, తాసిల్దార్ కార్యాలయంలు శిథిలావస్థకు రావడం జరిగిందని అధికారులు, సిబ్బంది తెలపడంతో వెంటనే పై అధికారులకు తెలిపి భవనాలు మంజూరు చేయిస్తానని అన్నారు. కార్యాలయాలను పరిశీలించిన అనంతరం మండల కేంద్రానికి చెందిన నీల గౌడ్ కలెక్టర్ కు మండలంలో దాదాపుగా వందల పింఛన్లు బోగస్ పింఛన్లు అని వాటిని వెంటనే ఎంక్వయిరీ చేసి నిలిపివేయాలని కోరారు. అలాగే చౌదరి రంగక్క వికలాంగుల పింఛన్ గత ఐదు సంవత్సరాల నుండి, చౌదరి ఆగయ్య వృద్ధాప్య పింఛన్ రెండు సంవత్సరాలుగా రావడంలేదని, సదరం సర్టిఫికెట్స్, పింఛన్ ఐడి కార్డులు ఉన్న మాకు పింఛన్లు రావడం లేదని వెంటనే జిల్లా పాలన అధికారి పరిశీలించి మంజూరు చేయాలని దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది. అనంతరం రవీంద్ర నగర్ వన్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. వడ్లు తీసుకొచ్చిన రైతులు ఆరబెట్టి తీసుకురావాలని అన్నారు. వరి ధాన్యం తీసుకొచ్చిన రైతులకు వెంటనే కాంటా చేసి కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రం సి ఈ ఓ కు సూచించారు. వారి వెంట తాసిల్దార్ మనవర్ షరీఫ్, ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంపీ ఓ సుధాకర్ రెడ్డి, ఎస్సై ఇస్లావత్ నరేష్, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ - ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్

**మందమర్రి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**

చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తీర్ణత శాతం పెంచేలా చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే శ్రీనివాస్ స్పష్టం చేశారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన ప్రత్యేక



సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు కళాశాలకు క్రమం తప్పకుండా హాజరు కావాలని, చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని, టేలిమామస్ ద్వారా విద్యార్థులలో ఉన్న మానసిక రుగ్మతలు పోయేవిధంగా విద్య సైకలాజిస్ట్ వైద్యుల ద్వారా తరగతులు నిర్వహిస్తు న్నామని, విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్టూడెంట్ కౌన్సిలర్ ను నియమించి తద్వారా కళాశాలలో ఉత్తీర్ణత పెంచటం కొరకు 90 రోజుల ప్రణాళిక రూపొందించామని తల్లిదండ్రులకు ఆయన స్పష్టం చేశారు.

### కలశాలను సందర్శించిన డిఐఈఓ

మంచిర్యాల జిల్లా డిఐఈఓ కే అంజయ్య ప్రభుత్వ కళాశాలను సందర్శించారు. విద్యార్థుల ప్రగతిని సమీక్షించారు. అనంతరం కాలేజీలో నిర్వహించిన బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాస్, అధ్యాపకులు అమెరున్నిసా, జి శ్రీనివాస్, చంద్రకళ, ఎం రామయ్య, జగన్మోహన్, ఈ ప్రభాకర్, బి ప్రదీప్, ఎస్ మహేష్, ఎస్ రమేష్, వి శ్రీకాంత్ ఎండి వజీర్ ఆలీ, సిహెచ్ సతీష్, కే సుధాకర్, అనిత కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రక్షణ పక్షోత్సవాల నిర్వహణపై సేఫ్టీ కమిటీ కన్వీనర్స్ సమావేశం

**మందమర్రి, డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్.**

రక్షణ పక్షోత్సవాలు 2024 నిర్వహణపై జిఎం జి దేవేందర్ అధ్యక్షతన సేఫ్టీ కమిటీ కన్వీనర్స్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 9 నుండి 19 వ తారీకు వరకు నిర్వహించబోయే 55వ భద్రత పక్షోత్సవాల గురించి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన సమావేశంలో ఏరియా, ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, గని మేనేజర్లు, రక్షణ అధికారులు, ఎలక్ట్రికల్ సేఫ్టీ అధికారులతో శుక్రవారం జిఎం సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించి భద్రత పక్షోత్సవాలలో చేబట్టబోయే కార్యక్రమాల గురించి, అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి గనులలో ఇతర డిపార్ట్మెంట్లలో భద్రత అవగాహన పెంపొందించడం, ప్రమాదాలు తగ్గించడం, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత, మొదలైన వాటిపై ఉద్యోగులకు అవగాహన కల్పించి, రోజువారీ పనుల్లో ఆచరించడం, వాటిని తనిఖీ చేయడం వంటి కార్యక్రమాలను రక్షణ పక్షోత్సవాల్లో జరుపనున్నట్లు జిఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా రక్షణ అధికారి రవీందర్, ఏరియా ప్రాజెక్ట్ అధికారులు, ఏజెంట్లు, గని మేనేజర్లు, రక్షణ అధికారులు, విద్యుత్ రక్షణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా మల్లేష్ యాదవ్

**కడెం,డిసెంబర్ 6, సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల యూత్ కాంగ్రెస్ ఆన్లైన్ ఎన్నిక ప్రక్రియ లో నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గా ముడికే మల్లేష్ యాదవ్ ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తో కలిసి ఉట్నూర్ లో ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మల్లేష్ యాదవ్



మాట్లాడుతూ నా గెలుపు కి సహకరించిన కాంగ్రెస్ నాయకులకి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల అమలును ఇంటింటికీ చేరేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మ, కడెం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వాజిద్ ఖాన్, ముస్కు రాజు, తిరుపతి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాజన్న, నాయకులు పాల్గొన్నారు.